## నేడు ముదిగుబ్బలో మంత్రి సత్యకుమార్ పర్యటన

**– బుదనంపల్లి గ్రామంలో నిర్వహించే వీబీజీ--రామ్‌జీ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సీమవార్త : రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఆదివారం ముదిగుబ్బ మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు వివరించింది. ఆదివారం ఉదయం 8:00 గంటలకు ముదిగుబ్బ మండలం, బుదనంపల్లి గ్రామంలోని చింతకుంట చెరువు వద్ద ఏర్పాటు చేసిన వీబీజీ--రామ్‌జీ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు స్థానిక వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఏప్రిల్ (18)సీమ వార్త... యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ పరిమి కృష్ణవేణి విక్రమ్ తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పునీత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్న రాజా రెడ్డి ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఈశ్వర్‌కు ఉత్తమ సేవా పురస్కారం అందజేసిన జడ్జి



టి సుండుపల్లి ఏప్రిల్ 17 సీమ వార్త కడప జిల్లా సుండుపల్లి పోలీస్ స్టేషన్లో కోర్ట్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న ఈశ్వర్‌కు ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం చేశారు. ఈ అవార్డును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టి. సుయోధన్ అందజేశారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించారు. ముఖ్యంగా సాక్షులను సమయానికి కోర్టుకు హాజరుపరచడం, ముద్దాయిలపై శిక్షల అమలులో సమర్థవంతంగా వ్యవహరించడం ద్వారా ఈశ్వర్ మంచి పేరు సంపాదించారు. ఆయన కర్తవ్యనిష్ఠ, అంకితభావాన్ని మెచ్చుకున్న ఉన్నతాధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా సహచర సిబ్బంది, ఈశ్వర్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## యాడికి మండల వ్యాప్తంగా 8 మొబైల్ ఫోన్లు రికవరీ



యాడికి (18) సీమ వార్త... సిఐ ఆద్వర్యంలో బాధితులకు అందజేత జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "మీ ఇంటికి మీ మొబైల్" కార్యక్రమంలో భాగంగా యాడికి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 8 మొబైల్ ఫోన్లను శనివారం సిఐ ఆర్ శ్రీనివాసులు ఆద్వర్యంలో బాధితులకు అందజేశారు .తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పోగొట్టుకున్న 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని,యాడికి సీ.ఐ,ఆర్. శ్రీనివాసులు సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్న ఫోన్లను బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి వారికి అందజేశారు.మొబైల్ ఫోన్లు తిరిగి అందుకోవడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్పీ పి. జగదీష్,తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి,సీ.ఐ,ఆర్. శ్రీనివాసులు తో పాటు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## 2.45 కోట్ల పన్ను బకాయిలు: మల్టీప్లెక్స్ మాల్ కు బళ్లారి పాలికే అధికారులు తాళం



బళ్లారి, ఏప్రిల్ 18 సీమవార్త: నగర పాలక సంస్థకు గత నాలుగేళ్లుగా పన్ను బకాయిలు చెల్లించని ఙాచీ మాల్‌కు కార్పొరేషన్ అధికారులు శుక్రవారం తాళం వేశారు. పన్ను, గత బకాయిలు మరియు వడ్డీతో కలిపి ఙాచీ మాల్ మొత్తం ?2.45 కోట్లు చెల్లించాల్సి ఉంది. పన్ను బకాయిల చెల్లింపుకు సంబంధించి ఙాచీ మాల్‌కు ఇప్పటికే నోటీసు జారీ చేశామని, అలాగే డిమాండ్ నోటీసులు కూడా పంపామని కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

ఈ మాల్‌కు ఏడాది క్రితం కూడా తాళం వేశారు. ఆ సమయంలో, ?37 లక్షలు చెల్లించి, మిగిలిన మొత్తాన్ని త్వరలో చెల్లిస్తామని మాల్ యాజమాన్యం హామీ ఇచ్చింది. అయితే, ఈ ఏడాది మార్చి నెల కూడా పూర్తయినా సరే పన్ను చెల్లించకపోవడంతో అధికారులు ఈ చర్య తీసుకున్నారు.

## ద్వితీయ స్థానం దక్కించుకున్న సత్యసాయి జిల్లా హాకీ జట్టు



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సీమవార్త : హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 17 వతేదీనుండి 19 వరకు మూడు రోజుల పాటు చిత్తూర్ లో జరిగిన 16 వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో హాకీ సత్యసాయి జిల్లా జట్టు రెండో స్థానంతో సరిపెట్టుకుంది. తొలి రోజు జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో చిత్తూరు జిల్లా జట్టుపై 6-0గెలుపొంది,రెండవ రోజు సెమీఫైనల్ లో కాకినాడ జిల్లా జట్టుపై షూట్ అవుట్ లో 1-0 తో గెలుపొంది ఫైనల్స్ లో అనంతపురం జిల్లా జట్టుతో పోరాడి 2-1 ఓటమి చెంది రెండో స్థానంతో సరిపెట్టుకుంది . బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు ను ధర్మవరం కు చెందిన రమావత్ వర్ష అందుకుంది గెలుపొందిన జిల్లా జట్టును హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్

సత్య సాయి జిల్లా సెక్రటరీ బి సూర్యప్రకాష్, గౌరవ అధ్యక్షులు పల్లెం వేణుగోపాల్, బండి వేణుగోపాల్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.వి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్,ఉడుముల రామచంద్ర మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న,, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చందు, సత్య జిల్లా హాకీ కోచ్ హుసేన్, డైరెక్టర్లు మారుతికుమార్ ,ఇర్షాద్, అమునుద్దీన్,కిరణ్ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు

## మహిళా బిల్లు ముసుగులో రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్ర: అల్లం ప్రశాంత్ ఆరోపణ



బళ్లారి, ఏప్రిల్ 18 సీమవార్త: మహిళల పేరుతో రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బళ్లారి నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ ఆరోపించారు. ఈ విషయమై ఒక ప్రకటన చేస్తూ, కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఆరంభం నుంచే మహిళలను ప్రోత్సహిస్తోందని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ హయాంలో, మార్గరెట్ ఆల్వా నాయకత్వంలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళా రిజర్వేషన్లు అమలు చేయబడ్డాయని ఆయన తెలిపారు. 2023లో పార్లమెంటులో అన్ని పార్టీల సమ్మతితో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ, నేటికీ దానిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు, మహిళా బిల్లుతో పాటు నియోజకవర్గాల డి లిమిటేషన్ వంటి ఇతర బిల్లులను జోడించి, రాజ్యాంగ విరుద్ధంగా దీనిని అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇది దక్షిణ భారతదేశానికి అన్యాయం చేసేందుకు పన్నిన కుట్ర అని ఆయన విమర్శించారు.

జనాభా గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుందని, ఓ బి సి వర్గాల జనాభా గణనను నిర్లక్ష్యం చేసిందని ఆయన అన్నారు. ఎటువంటి కమిటీ లేదా అధ్యయనం లేకుండా లోక్‌సభ స్థానాలను 543 నుంచి 850కి పెంచాలన్న ప్రతిపాదన కూడా అశాస్త్రీయమని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ లబ్ధి పొందేందుకే ఎన్ డి ఏ చర్యకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'జలధార-జలహారతి' కార్యక్రమం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సీమవార్త : స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర 'సాసా'కార్యక్రమాల్లో భాగంగా శనివారం ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని ధర్మవరం చెరువు వద్ద జలధార-జలహారతి'కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అధ్యక్షత వహించారు. ఏప్రిల్ నెల మూడవ శనివారం థీమ్ 'జలధార-జలహారతి'గా ప్రభుత్వం నిర్ణయించిందని, చెరువులకు వచ్చే వాగులను పునరుద్ధరించడం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలమట్టాలను పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు.ధర్మవరం చెరువును గ్రీన్ కవర్ ప్రోగ్రామ్ కింద పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అమరావతి నుండి వచ్చిన నిపుణుల బృందంతో సర్వే నిర్వహించి, సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వారు వెల్లడించారు.పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని, పట్టణ పరిశుభ్రతలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, కమిషనర్ వెంకటరమణయ్య ,సురేంద్రనాథ్ రెడ్డి (ఈఈ, ఇరిగేషన్),తహసీల్దార్ సురేష్ బాబు, రేనాటి శ్రీనివాసులు సాగునీటి సంఘం అధ్యక్షులు, లక్ష్మీదేవమ్మ సాగునీటి వైస్ ఛైర్మన్, కమతం కాటమయ్య (డైరెక్టర్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ), గొట్లూరు చంద్ర (బీజేపీ మండల కన్వీనర్), పరిసే సుధాకర్ (టిడిపి టౌన్ కన్వీనర్) తో పాటు ప్రజా ప్రతినిధులు, సాగునీటి సంఘం సభ్యులు, రైతులు, మత్స్యకారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్య కార్యనిర్వాహక కార్యదర్శికి సన్మానం



ఓబులదేవరచెరువు (ఏప్రిల్19)సీమవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎంపిక అయిన ఎల్‌ఐసి నర్సింహులుకు స్థానిక టిడిపి నాయకులు సన్మానం చేశారు.స్థానిక టిడిపి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం శనివారం జరిగింది. కన్వీనర్ శెట్టి వారి జయ చంద్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బుద్దల ప్రవీణగోపీనాథ్ రెడ్డి,కంచి సురేష్,టైలర్ నిజాం, మస్తానమ్మ మహిళా నాయకురాలు సుభాషిని తోపాటు నాయకులు శివారెడ్డి,జౌళి బాబా,పీట్ల సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... టిడిపిలో చురుకుగా ఉంటూ అహర్నిశలు పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన ఎల్‌ఐసి నర్సింహులు కు సదరు పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో పార్టీ ఎదుగుదల కోసం మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా వారందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి ముంగిట రక్తపోటు నిర్ధారణ కార్యక్రమం ప్రారంభం





ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సీమవార్త : ధర్మవరం రూరల్ చిన్నూరు గ్రామం నందు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రక్తపోటు నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణము నందు సోము ప్రారంభించారని ఎల్.ఐ.ఫ్ సత్యసాయి జిల్లా యూనిట్ ఇన్ ఛార్జ్ సత్య నిర్ధారణ తెలియ జేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేష్ పాల్గొన్నారు.అంగన్వాడి ఉపాధ్యాయురాలు,నాగులభావి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆరోగ్య కార్యకర్త హారిక ఇంటింటికి వెళ్లి రక్తపోటు (బీపి) ను పరీక్షించారు. 3రోజుల పాటు ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గులగాని సోమశేఖర్ తెలియజేశారు.పాఠశాల అభివృధి కొరకు త్వరలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతామని సత్య నిర్ధారన్ ఉపాధ్యాయుడు వెంకటేష్ కు తెలియజేశారు.

## శాంతి నగర్‌లో అగ్ని ప్రమాదం:గడ్డివాములు దగ్ధం బాధితులకు రూ.11 వేల ఆర్థిక సహాయం అందించిన ఎం. రాజేశ్వరి



బళ్లారి, ఏప్రిల్ 18 సీమవార్త: నగరంలోని శాంతి నగర్ ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో, రామంజినెమ్మకు చెందిన గడ్డివాములు పూర్తిగా దగ్ధమైన ఘటన జరిగింది. ఈ ఆకస్మిక అగ్ని ప్రమాదం కారణంగా ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో



మునిగిపోయింది. ఈ ఘటన గురించి తెలియగానే, 34వ వార్డు కార్పొరేటర్, మాజీ మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, బాధితుల కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా, ఆమె తక్షణ సహాయంగా రూ. 11,000 ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు .మరియు ఇతర సదుపాయాలను బాధితులకు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బరాయుడు, యోగానంద, విష్ణు మరియు పలువురు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలి. ఫైర్ ఆఫీసర్ నరసింహులు



ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సీమవార్త : అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలని ఫైర్ ఆఫీసర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు పట్టణంలోని జేఆర్ సిల్క్ సారీస్ వేల్పుమడుగు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు, హెచ్.పీ గ్యాస్ గోడౌన్ నందు వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పెట్రోల్ బంక్ నందు తీసుకోవలసిన జాగ్రత్తల పైన ఆయిల్ ఫైల్స్ ఎలక్ట్రికల్ ఫైర్లపైన పూర్తి అవగాహన ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి హెచ్.పీ గ్యాస్ గోడౌన్ నందు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తెలియజేయడం జరిగిందని తదుపరి కరపత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. అగ్నిమాపక కేంద్రం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, అవగాహన వల్ల ఎంతో ఉపయోగముందని తెలిపారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే ల్యాండ్ నెంబర్ 08559 220626 లేదా అగ్రిమాపక అధికారి సెల్ నెంబర్ 9963740213 కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 101 తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి



మడకశిర ఏప్రిల్ 18 సీమ వార్త పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని మండల కన్వీనర్ నాగరాజు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కల్లుమర్రి మోడల్ ప్రైమరి స్కూల్ లో సరస్వతి పూజ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు , విద్య కమిటీ అధ్యక్షులు నరసింహమూర్తి , కల్లుమర్రి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,కల్లుమర్రి ప్రైమరీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు .మండల అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు ఉన్నత చదువులు చదివే కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేసినారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881